క్లుప్తంగా

నేటి నుంచి మంత్రి పెద్దిరెడ్డి పర్యటన

పులిచెర్ల(కల్లూరు): మండలంలో బుధవారం నుంచి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పర్యటించనున్నట్లు ఎంపీపీ సురేంద్రనాథరెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ తొలిరోజు 8 పంచాయతీల పరిధిలోని 47 గ్రామాల్లో ఇంటింటికీ మంత్రి వెళ్లనున్నట్లు వివరించారు. ప్రజా సమస్యలు తెలుసుకుని పరిష్కరించనున్నట్లు చెప్పారు. అలాగే పలు అభివృద్ధి పనులను ప్రారంభించనున్నట్లు వెల్లడించారు.

రథసప్తమి వేడుకలకు ఏర్పాట్లు



వరదరాజస్వామి ఆలయం

కుప్పంరూరల్ : మండలంలోని లక్ష్మీపురంలో శనివారం ఘనంగా రథసప్తమి వేడుకలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. మంగళవారం వారు మాట్లాడుతూ కోమలవల్లి, పెరిందేవి సమేత వరదరాజస్వామివారికి వేడుకల్లో భాగంగా సూర్యప్రభ, శేష, గరుడ, హనుమంత, అశ్వ, సింహ, చంద్రప్రభ వాహన సేవలు నిర్వహించనున్నట్లు వివరించారు.

పాఠశాలకు టైల్స్ వితరణ



టైల్స్‌ను పరిశీలిస్తున్న ఎంఈఓ సాయిలీల

బైరెడ్డిపల్లె : మండలంలోని కడపతట్లపల్లె ప్రాథమిక పాఠశాలకు మంగళవారం బెంగళూరుకు చెందిన సొల్యూషన్ లిమిటెడ్ చైర్మన్ సీఎం రెడ్డి రూ.2 లక్షల విలువైన ఫ్లోరింగ్ టైల్స్ వితరణగా అందించారు. ఈ సందర్భంగా ఎంఈఓ సాయిలీల మాట్లాడుతూ నాడు–నేడు పథకం కింద ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు పూర్తిగా మారాయన్నారు. దాతల సహకారంతో బడులను మరింత అభివృద్ధి చేయనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో సుందరేష్‌రెడ్డి, అమరనాథరెడ్డి, మేఘనాథరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, పద్మనాభరెడ్డి పాల్గొన్నారు.

వైఎస్సార్ బీమా పంపిణీ



మృతుడి భార్యకు చెక్కు అందిస్తున్న ఇంతియాజ్‌ఖాన్

పుంగనూరు : పట్టణంలోని 21వ వార్డుకు చెందిన ఇబ్రహీం మృతి చెందడంతో ఆయన కుటుంబానికి వైఎస్సార్ బీమా కింద రూ.లక్ష నగదును అందించారు. మంగళవారం ఈ మేరకు మృతుడి భార్యకు మైనారిటీ నేత పి.ఇంతియాజ్‌ఖాన్ చెక్కు పంపిణీ చేశారు.

ఇన్‌చార్జి తహసీల్దార్‌గా అమరనాథ్



రొంపిచెర్ల: మండల ఇన్‌చార్జి తహసీల్దార్‌గా అమరనాథ్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేస్తున్న మురాషావలీ అనారోగ్యంతో సెలవుపై వెళ్లడంతో పులిచెర్ల తహసీల్దార్ అమరనాథ్‌ను ఇన్‌చార్జిగా కలెక్టర్ హరినారాయణన్ నియమించారు.

గర్భిణులకు పౌష్టికాహారం



గుడ్లు పంపిణీ చేస్తున్న సర్పంచ్ ఉషారాణి

సదుం: గర్భిణులు తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకోవాలని సర్పంచ్ ఉషారాణి తెలిపారు. మంగళవారం ఆమె సొంత నిధులతో గర్భిణులకు కోడిగుడ్లు పంపిణీ చేశారు. ఐసీడీఎస్ సీడీపీఓ సరళాదేవి, సూపర్‌వైజర్ శంకరమ్మ, హెల్త్ సూపర్‌వైజర్ నీలకంఠ పాల్గొన్నారు.

నియంత్రణలో లంపీ స్కిన్

పుంగనూరు : డివిజన్ పరిధిలో లంపీ స్కిన్ వ్యాధిని నియంత్రించామని ఏడీ మనోహర్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ మూడు నెలలుగా పశువుల సంతను రద్దు చేశామని, వ్యాధి ప్రభావం తగ్గడంతో తిరిగి ప్రారంభించినట్లు వెల్లడించారు. లంపీ స్కిన్ సోకకుండా ఇప్పటి వరకు 18,179 పశువులకు వ్యాక్సిన్ వేసినట్లు వివరించారు.

నాబార్డు ద్వారా పంట కొనుగోలు

పులిచెర్ల(కల్లూరు): పంట కొనుగోలు చేయడమే కాకుండా, రైతులకు కావలసిన ఎరువులను కంపెనీ ధరలకే అందించనున్నట్లు నాబార్డు ఏజీఎం సునీల్ తెలిపారు. మంగళవారం మంగళంపేటలో రైతు భరోసా కేంద్రంలో వ్యవసాయ ఉత్పత్తి దారుల సంఘం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కలిప్తిస్తామన్నారు. సమావేశంలో సర్పంచ్ మధు, ముర్వత్ బాషా, మునిరత్నం పాల్గొన్నారు.

కార్డియాలజీ పరీక్షలు

పలమనేరు : వేలూరు సర్వి ఆస్పత్రి వైద్యుల ఆధ్వర్యంలో పట్టణంలోని సాయిరామ్ మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి వారు ఉచిత కార్డియాలజీ, పల్మనాలజీ పరీక్షలు నిర్వహించారు. 60 మందికి మందులు పంపిణీ చేశారు. వైద్యులు సురేంద్రన్, విమివర్గిస్, యుగంధర్‌రెడ్డి పాల్గొన్నారు.

నాడు తమ్ముళ్ల జేబులోకి..
నేడు పేదల ఖాతాలోకి..

- చంద్రబాబువి మాయమాటలు
- రాష్ట్రాభివృద్ధిపై అసత్య ప్రచారం
- ప్రజాసేవే పరమావధిగా జగనన్న పాలన
- అర్హులందరికీ సంక్షేమ పథకాలు
- గడప గడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే వెంకటేగౌడ, ఎమ్మెల్సీ భరత్



పలమనేరు మండలం మొసలిమడుగులో లబ్ధిదారులకు బుక్‌లెట్ అందిస్తున్న ఎమ్మెల్యే వెంకటేగౌడ



లబ్ధిదారుకు బుక్‌లెట్‌ను అందిస్తున్న ఎమ్మెల్సీ భరత్, నియోజకవర్గ అబ్జర్వర్ రెడ్డెప్ప

పలమనేరు : గత టీడీపీ హయాంలో పథకాలన్నీ తెలుగు తమ్ముళ్ల జేబులోకి వెళ్లేవని, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో నిధులు పారదర్శకంగా ప్రజల ఖాతాలోకి వస్తున్నాయని ఎమ్మెల్యే వెంకటేగౌడ తెలిపారు. మంగళవారం పెంగరగుంట సచివాలయ పరిధిలోని చిన్నకుంట, ఇంద్రానగర్, బండమీద ఇండ్లు, మొసలిమడుగులో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాల ద్వారా చేకూరిన లబ్ధిని వివరించారు. సంక్షేమ బావుటా బుక్‌లెట్ పంపిణీ చేశారు. స్థానిక సమస్యలను అడిగి తెలుసుకుని వెంటనే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల అభ్యున్నతే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, విద్య, వైద్యం, వ్యవసాయరంగాల పురోగతిని రిజర్వ్‌బ్యాంకు అభినందించిందని తెలిపారు. టీడీపీ నేతల కళ్లకు మాత్రం అభివృద్ధి కనిపించడంలేదని ఎద్దేవా చేశారు. ఏ గ్రామంలోకి వెళ్లినా ప్రభుత్వం నిర్మించిన సచివాలయం, ఆర్‌బీకే, విలేజ్ క్లినిక్ తదితర భవనాలు కనిపిస్తాయని స్పష్టం చేశారు. జగనన్న పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారని, అందుకే టీడీపీ నేతలు ఆందోళన చెందుతున్నారని వెల్లడించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బాలాజీనాయుడు, ఎంపీపీ రోజా, జెడ్పీటీసీ సభ్యులు మల్లిక రంగనాథం, పార్టీ రాష్ట్ర కార్యదర్శి రంగన్న, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు విశ్వనాథ రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ రాజారెడ్డి, వైస్ ఎంపీపీలు జయశ్రీ బాలాజీనాయుడు, గజేంద్రబాబు, ఆస్పత్రి కమిటీ చైర్మన్ చెంగారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ తిరుమలేష్, ఎంపీటీసీ సభ్యుడు వసరాయప్ప పాల్గొన్నారు.

మాయమాటలకు అంతే ఉండదు

శాంతిపురం : ఎన్నికలు వస్తే చంద్రబాబు మాయమాటలకు అంతే ఉండదని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ భరత్, కుప్పం నియోజకవర్గ పరిశీలకు రెడ్డెప్ప ఆరోపించారు. మంగళవారం మండలంలోని చిన్నకర్లగట్ట, చీమనపల్లె నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వంలో వారు పాల్గొన్నారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ బాబు పాపం పండడం వల్లే స్థానిక సంస్థలు, మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు బైబై చెప్పేశారన్నారు. అందుకే గతంలో ఏడాదికి ఒకసారి కూడా కుప్పం వైపు తొంగి చూడని చంద్రబాబు, ఇప్పుడు ప్రతి మూడు నెలలకు ఓ పర్యాయం ఇక్కడకు వచ్చి ప్రజల మధ్య చిచ్చుపెడుతున్నారని విమర్శించారు. బాబు కుతంత్రాలను ఎట్టి పరిస్థితుల్లో సాగనివ్వమని స్పష్టం చేశారు. రాబోయే ఎన్నికల్లో కుప్పం సెగ్మెంట్ వైఎస్సార్‌సీపీ దక్కించుకుంటుందని వెల్లడించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వివక్ష లేకుండా సంక్షేమ పథకాలు అందిస్తున్నారని, ఈ క్రమంలోనే పులివెందులతో సమానంగా కుప్పం అభివృద్ధికి ప్రాధాన్యమిస్తున్నారని వివరించారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సహకారంతో మరో నాలుగు నెలల్లో కుప్పానికి హంద్రీ–నీవా జలాలు తీసుకువస్తామని భరోసా ఇచ్చారు. గడప గడపలో భాగంగా కర్లగట్ట, చిన్నకర్లగట్ట గ్రామాలకు చెందిన పలువురు సమీపంలోని పొలాల వద్ద నివాసాలు ఏర్పాటు చేసుకున్నారు. ప్రతి ఒక్క లబ్ధిదారుడినీ ప్రత్యక్షంగా కలుసుకోవాలని లక్ష్యంతో ఎమ్మెల్సీ భరత్ బైక్‌పై ఆయా ప్రాంతాలకు వెళ్లారు. సంక్షేమ బావుటా బుక్‌లెట్ అందించి, పథకాలు అందుతున్నాయా, వలంటీర్లు సక్రమంగా సేవలందిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో స్థానిక నేతలు కోదండరెడ్డి, బుల్లెట్ దండపాణి, చంగప్ప, రఘురామిరెడ్డి, మురుగేష్, ఆండియప్ప, కృష్ణ, చలపతి, సంపంగి, రమణప్ప, వెంకటప్ప, కృష్ణప్ప, ఎంపీటీసీ సభ్యుడు చలం, సర్పంచ్ గోవింద్ పాల్గొన్నారు.

దశాబ్దాల సమస్యకు పరిష్కారం

కర్లగట్ట–చిన్నకర్లగట్ట మధ్య చెరువు మొరవపై కల్వర్టు నిర్మించాలని స్థానికులు దశాబ్దాలుగా కోరుతున్నారు. ఈ ప్రాంతంలో వంతెన లేక గతంలో నీటి ప్రవాహంలో కొట్టుకుపోయి పలువురు ప్రాణాలు కోల్పోయారు. ఈ సమస్య తన దృష్టికి వచ్చిన వెంటనే ఎమ్మెల్సీ భరత్ స్పందించారు. కల్వర్టు నిర్మాణానికి తక్షణం చర్యలు ప్రారంభించాలని పంచాయతీరాజ్ ఏఈ కృష్ణయ్యను ఆదేశించారు. అప్పటికప్పుడు రూ 9.83 లక్షల అంచనా వ్యయంతో అధికారులు ప్రతిపాదన రూపొందించారు. త్వరలోనే నిధులు మంజూరు చేయించి, పనులు ప్రారంభిస్తామని ఎమ్మెల్సీ హామీ ఇవ్వడంతో స్థానికులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు.

60 మందికి కంటి పరీక్షలు



సదుం: కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

సదుం : మండలంలోని ఊటుపల్లె పంచాయతీ బొమ్మిరెడ్డిగారిపల్లెలో మంగళవారం ఎస్వీ మెడికల్ కళాశాల ఆధ్వర్యంలో నేత్ర వైద్యశిబిరం నిర్వహించారు. జెడ్పీటీసీ సభ్యుడు సోమశేఖర్‌రెడ్డి, ఎంపీపీ ఎల్లప్ప ప్రారంభించారు. ఈ సందర్భంగా 60 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. 21 మందిని శస్త్రచికిత్సలకు ఎంపిక చేశారు. కార్యక్రమంలో నిర్వాహకుడు మునుస్వామి, సర్పంచ్ శ్రీనివాసులరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు స్వరూప, మాజీ సర్పంచ్ రామచంద్రయ్య, ఎంపీటీసీ మాజీ సభ్యుడు మురళీ మోహన్‌నాయుడు, అన్నారెడ్డి, హేమసుందర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఓటరు దినోత్సవంపై సమావేశం

పెద్దపంజాణి : జాతీయ ఓటరు దినోత్సవ నిర్వహణపై బీఎల్‌ఓలతో తహసీల్దార్ హనుమంతు మంగళవారం సమావేశమయ్యారు. బుధవారం ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని పోలింగ్ కేంద్రాల వద్ద వివిధ పోటీలు నిర్వహించాలన్నారు. సీనియర్ ఓటర్లను సత్కరించాలని సూచించారు. కొత్త ఓటు నమోదు చేసుకున్నవారికి అభినందనలు తెలిపాలని కోరారు.

మొక్కలు నాటిన విద్యార్థులు

పలమనేరు : పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులు, అధ్యాపకులు మంగళవారం మొక్కలు నాటారు. ప్రిన్సిపల్ వెంకటేశులు మాట్లాడుతూ కళాశాల ప్రాంగణాన్ని ఉద్యానవనం తీర్చిదిద్దుతామని తెలిపారు.

జగనన్న కాలనీల్లో పక్కాగా వసతులు



అధికారులతో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ అలీమ్‌బాషా



లబ్ధిదారులతో మాట్లాడుతున్న ఎంపీడీఓ నాగరాజా

పుంగనూరు : పట్టణంలోని జగనన్న కాలనీల్లో పక్కాగా మౌలిక వసతులు కల్పించినట్లు మున్సిపల్ చైర్మన్ అలీమ్‌బాషా తెలిపారు. మంగళవారం ఆయన పలు సచివాలయాను తనిఖీ చేశారు. అనంతరం అధికారులతో సమావేశం నిర్వహించారు. చైర్మన్ మాట్లాడుతూ ఉగాది పండుగలోపు జగనన్న ఇళ్లను పూర్తి చేయాలని ఆదేశించారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డి ఆదేశాల మేరకు కౌన్సిలర్లు, సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు పర్యటిస్తూ పనులు వేగవంతం చేయించాలని సూచించారు. గృహ నిర్మాణాల్లో లబ్ధిదారులకు ఎలాంటి సమస్య తలెత్తినా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. సమావేశంలో వైఎస్సార్‌సీపీ నేత లక్ష్మణ్‌రాజు పాల్గొన్నారు.

మరింత వేగంగా ఇళ్ల నిర్మాణం

సోమల: జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలను మరింత వేగవంతం చేయాలని ఎంపీడీఓ నాగరాజా ఆదేశించారు. మంగళవారం పెద్ద ఉప్పరపల్లె, ఇరికిపెంటలోని లేఅవుట్లను పరిశీలించారు. ఎంపీడీఓ మాట్లాడుతూ ఉగాది నాటికి ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయించేందుకు చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు గంగాధరం, నేతలు గణపతి, జిలానీ, సూర్యనారాయణ రెడ్డి, హౌసింగ్ వర్క్ ఇన్‌స్పెక్టర్ గణేష్, పంచాయతీ కార్యదర్శి మసూదా బేగం పాల్గొన్నారు.

సచివాలయ సేవలు ప్రశంసనీయం



సచివాలయ సిబ్బందితో మాట్లాడుతున్న ఎంపీపీ భాస్కర్‌రెడ్డి



రికార్డులు పరిశీలిస్తున్న తహసీల్దార్ శ్యాంప్రసాద్‌రెడ్డి

పుంగనూరు : ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సచివాలయాలు అద్భుతంగా సేవలందిస్తున్నాయని ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డి ప్రశంసించారు. మంగళవారం మాగాండ్లపల్లె సచివాలయాన్ని ఆయన తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు, పనితీరు, ప్రజా సమస్యల పరిష్కరిస్తున్న విధానాలను పరిశీలించిన సంతృప్తి వ్యక్తం చేశారు. ఎంపీపీ మాట్లాడుతూ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డి సహకారంతో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నేత రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

సచివాలయాల తనిఖీ

సోమల: మండలంలోని సోమల–1, నంజంపేట సచివాలయాలను తహసీల్దార్ శ్యాంప్రసాద్‌రెడ్డి, ఎంపీడీఓ నాగరాజా మంగళవారం తనిఖీ చేశారు. రికార్డులు, సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించారు. వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించాలని సూచించారు. ప్రతి రోజు మధ్యాహ్నం 3 నుంచి 5 గంటల వరకు తప్పనిసరిగా స్పందన కార్యక్రమం నిర్వహించాలని ఆదేశించారు. డిప్యూటీ తహసీల్దార్ ప్రకాష్ బాబు, పంచాయతీ కార్యదర్శులు సుధాకర్ కుమార్, సబితమ్మ, వీఆర్‌ఓ శ్రీజ పాల్గొన్నారు.

నేడు కలశ పూజలు

పులిచెర్ల(కల్లూరు): మతుకువారిపల్లెలో నూతనంగా నిర్మించిన ఆలయంలో వినాయకుడు, అభయ ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్టాపనలో భాగంగా బుధవారం కలశపూజలు నిర్వహించనున్నట్లు ధర్మకర్త మూరంరెడ్డి రమణారెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ గురువారం చేపట్టనున్న విగ్రహాల ప్రతిష్టలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పాల్గొననున్నట్లు వెల్లడించారు.

ఈద్గాకు ప్రహరీ గోడ

సోమల: మండలంలోని కందూరులో ముస్లిం ఈద్గాకు ప్రహరీ గోడను శరవేగంగా నిర్మిస్తున్నారు. మంగళవారం ఈ మేరకు స్థానిక ముస్లింలు మాట్లాడుతూ ప్రహరీ గోడ మంజూరు చేయించాలని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి సర్పంచ్ బాషా మసూద్ విన్నవించగా ఆయన వెంటనే స్పందించారన్నారు. ఎంపీ నిధుల నుంచి రూ.4లక్షలు విడుదల చేయించడంతో ప్రహరీ గోడ నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. సహకరించిన మంత్రి పెద్దిరెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

చిరుధాన్యాల సాగుపై అవగాహన

గుడుపల్లె : సేంద్రియ విధానంలో పండించిన చిరుధాన్యాలను ఆహారంగా తీసుకుంటే సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని పలమనేరు వ్యవసాయశాఖ ఏడీఏ అన్నపూర్ణాదేవి తెలిపారు. మంగళవారం సంగనపల్లె, సోడిగానిపల్లెలోని రైతులకు చిరుధాన్యాల సాగుపై అవగాహన కల్పించారు. జెడ్పీటీసీ సభ్యుడు కృష్ణమూర్తి, ఏఓ నాగరాజు పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్టకు అంకురార్పణ

గంగవరం : స్థానిక షిరిడీ సాయిబాబా ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపనన ఉత్సవాలకు మంగళవారం అంకురార్పణ చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. బుధవారం బాబా విగ్రహాన్ని ప్రతిష్టించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

రెండు రోజులు బ్యాంకుల బంద్



మాట్లాడుతున్న మేనేజర్ రాజేష్

రొంపిచెర్ల: ఉద్యోగుల సమస్యల సరిష్కారం కోసం రెండు రోజులపాటు బ్యాంకుల బంద్ నిర్వహించనున్నట్లు ఎస్‌బీఐ మేనేజర్ రాజేష్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఉద్యోగులకు ప్రతి నెలా ఐదు రోజులు సెలవు ఇవ్వాలని, పాత పెన్షన్ విధానం అమలు చేయాలని, కొత్త పెన్షన్ పద్ధతిలో మార్పు చేయాలనే డిమాండ్లతో బంద్ చేపట్టినట్లు వివరించారు. ఈ నెల 30, 31వ తేదీల్లో బ్యాంకులు పనిచేయవని, ఖాతాదారులు సహకరించాలని కోరారు. సమావేశంలో బ్యాంక్ ఉద్యోగులు అశోక్ కుమార్, నాగరాజ్, మహేంద్రనాయుడు, సీవీ రావ్, ప్రసాద్ పాల్గొన్నారు.

రోడ్డు నిబంధనలపై అవగాహన

పలమనేరు : జాతీయ రహదారి భద్రతా వారోత్సవాల్లో భాగంగా మంగళవారం వాహనాల డ్రైవర్లకు రోడ్డ నిబంధనలపై ఎంవీఐలు అవగాహన కల్పించారు. ఎంవీఐలు భూషణ్‌రెడ్డి, ఆంజనేయప్రసాద్, జేఎంవీఐ దీపిక, హరికిషోర్ పాల్గొన్నారు.

వి.కోట: రోడ్డు భద్రత నియమాలని పాటిస్తే ప్రమాదాలను నివారించవచ్చని ఎంవీఐ మధుసూదన్ తెలిపారు. . మంగళవారం స్థానిక జూనియర్‌కళాశాల మైదానంలో విద్యార్థులకు రహదారి భద్రతపై అవగాహన కల్పించారు. వ్యాసరచన పోటీల్లో విజేతలకు సీఐ ప్రసాద్‌బాబు చేతుల మీదుగా బహుమతులు పంపిణీ చేశారు. ఎండీహెచ్ ట్రస్ట్ అధినేత పవన్‌కల్యాణ్, కళాభారతి ఫౌండేషన్ అధినేత రఘుపతి, ప్రిన్సిపల్ గాయత్రి పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి భూమి పూజ



భూమి పూజలో ఎమ్మెల్సీ భరత్, మున్సిపల్ చైర్మన్ సుధీర్

కుప్పంరూరల్ : సామగుట్టపల్లెలో నూతనంగా నిర్మించనున్న తిరుపతి గంగమ్మ ఆలయానికి ఎమ్మెల్సీ భరత్, మున్సిపల్ చైర్మన్ సుధీర్ మంగళవారం భూమి పూజ చేశారు. వారు మాట్లాడుతూ గ్రామస్తులు చందాలు వేసుకుని సుమారు రూ.35లక్షలతో ఆలయం నిర్మిస్తుండడం అభినందనీయమన్నారు. తాము కూడా పూర్తి సహకారం అందించనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు జగదీష్, మునిరాజు, స్థానిక నేతలు జ్ఞానేంద్ర, శివలింగం, సంతోష్, మురుగన్, హనుమంతు, మణికంత, గణపతి పాల్గొన్నారు.

నేడు సబ్‌స్టేషన్‌కు భూమి పూజ

పుంగనూరు : మండలంలోని ఎంసీ పల్లె వద్ద 32 కేవీ సబ్‌స్టేషన్ నిర్మాణానికి బుధవారం ఉదయం భూమి పూజ చేయనున్నట్లు ట్రాన్స్‌కో ఏడీ రవికుమార్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఎంపీపీ అక్కిసాని భాస్కర్ రెడ్డి, ట్రాన్స్‌కో ఎస్ఈ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పనులు ప్రారంభిస్తామన్నారు. అలాగే పిచ్చిగుండ్లపల్లె వద్ద ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతు ఫ్యాక్టరీకి సైతం భూమి పూజ చేయనున్నట్లు వెల్లడించారు.

రేపటి నుంచి క్రికెట్ టోర్నీ

శాంతిపురం : దివంగత నేత చంద్రమౌళి స్మారకార్థం టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్‌ను గురువారం ప్రారంభించనున్నట్లు నిర్వాహక కేకేఆర్ బాయ్స్ జట్టు తెలిపింది. ప్రథమ బహుమతిగా రూ.75 వేలు, రెండు, మూడు బహుమతులుగా రూ.50వేలు, రూ.30వేలు అందించనున్నట్లు వివరించింది. స్థానిక టేలర్ స్కూలు గ్రౌండ్స్‌లో నిర్వహించనున్న టోర్నమెంటులో పాల్గొనేందుకు 9014394960 నంబర్‌లో సంప్రదించాలని సూచించింది.

బైక్ చోరీపై కేసు

గంగవరం : మండలంలోని గుండుగల్లు పంచాయతీ బొమ్మనపల్లెకు చెందిన సురేష్‌బాబు పది రోజుల క్రితం ఇంటి ముందు పార్క్ చేసిన బైక్‌ను గుర్తుతెలియని వ్యక్తులు అపహరించారు. అప్పటి నుంచి పలు ప్రాంతాల్లో గాలించినా ప్రయోజనం లేకుండా పోయింది. మంగళవారం ఈ మేరకు బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బాలికా సంరక్షణ అందరి బాధ్యత



గంగవరం : పాఠశాలలో నిర్వహించిన బాలికల దినోత్సవంలో పుస్తకాలను ప్రదర్శిస్తున్న విద్యార్థినులు

- ఘనంగా జాతీయ బాలికా దినోత్సవం
- చట్టాలపై అవగాహన కల్పించిన వక్తలు

పుంగనూరు : బాలికా సంరక్షణను ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు అరుంధతి, కల్పన కోరారు. మంగళవారం మండలంలోని వనమలదిన్నె హైస్కూల్‌లో జాతీయ బాలిక దినోత్సవం నిర్వహించారు. ఆటల పోటీలు నిర్వహించి, బహుమతులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు నాగరాజారెడ్డి, ఉపాధ్యాయులు శారద, భవాని, జ్యోతిలక్ష్మి, హేమావతి, గాయత్రి పాల్గొన్నారు.

గంగవరం : మండలంలోని కలగటూరు ప్రాథమిక పాఠశాలలో బాలికా దినోత్సవం నిర్వహించారు. విద్యలో ఉత్తమ ప్రతిభ చాటిన విద్యార్థినులకు బహుమతులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏపీటీఎఫ్ నేత తులసీనాథంనాయుడు, ప్రధానోపాధ్యాయుడు ఏసురత్నం పాల్గొన్నారు.

పులిచెర్ల(కల్లూరు): స్థానిక పీహెచ్‌సీలో బాలికా దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యాధికారి జానకీరావు, హెల్త్ సూపర్‌వైజరు శారద పాల్గొన్నారు.

రొంపిచెర్ల : బాలికా దినోత్సం సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మండల ఆరోగ్య విద్యాధికారి రాజేశ్వరి, కేజీబీవీ ఎస్ఓ సుజాత పాల్గొన్నారు.

బైరెడ్డిపల్లె : స్థానిక బాలికోన్నత పాఠశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. వైద్యాధికారి విజయ్‌చంద్ర, ప్రధానోపాధ్యాయని సుల్తానా, హెల్త్ ఎడ్యుకేటర్ సావిత్రమ్మ పాల్గొన్నారు.

సోమల: స్థానిక ఎస్‌కేవీన్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ బాలిక దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ గంగాధరం నాయుడు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి జయరామ్, ఏఎన్ఎం గీత, హెల్త్ సూపర్‌వైజర్ రహీమా, అధ్యాపకులు బట్టు శివయ్య, రవీంద్రారెడ్డి పాల్గొన్నారు. అలాగే స్థానిక ఉన్నత పాఠశాలలో మహిళా పోలీసులు ప్రసూన,మాధవి మాట్లాడుతూ బాలికా చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

గుడుపల్లె : ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బాలికా దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ వెన్నెల, అధ్యాపకులు రమేష్, డెల్ఫిన్, జేవీవీ అధ్యక్షుడు నాగేశ్వరరావు పాల్గొన్నారు.

రామకుప్పం : విజలాపురం జెడ్పీ ఉన్నత పాఠశాలలో జాతీయ బాలికా దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యాధికారి అల్తాఫ్ హుస్సేన్, ప్రధానోపాధ్యాయుడు చిన్నయ్య, హెల్త్ అసిస్టెంట్ బాలు పాల్గొన్నారు.



పుంగనూరు: వనమలదిన్నెలో మాట్లాడుతున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అరుంధతి



కల్లూరు పీహెచ్‌సీలో బాలికా దినోత్సవం



రొంపిచెర్లలో ర్యాలీ చేస్తున్న ఆరోగ్య సిబ్బంది



బైరెడ్డిపల్లెలో అవగాహన కల్పిస్తున్న ఆరోగ్యసిబ్బంది